



## సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు

# కల్లోజికి మాతృవియోగం



కళ్ళోజి జయమ్మ (80)

- **కల్లోజి జయమ్మ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి**

### ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రముఖులు నివాళి..

**కొత్తగూడెం, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ కు మాతృ వియోగం జరిగింది. శ్రీనివాస్ తల్లి జయమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, శ్రీనివాస్ సన్నిహితులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వగ్రామం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రాపురం గ్రామంలోనివారి స్వగృహంలో జయమ్మ భౌతికకాయాన్ని సందర్శించారు. పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, షాబీర్ ఫాష, బిక్కసాని నాగేశ్వరరావు, తూము చౌదరి, గుండ్ల నరసయ్య, మండే హనుమంత రావు,ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్, పలువురు ప్రముఖులు, జర్నలిస్ట్ లుభౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కల్లోజి జయమ్మ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి**

సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మరణవార్త తెలిసి.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. తల్లిని కోల్పోయి దు:ఖంలో ఉన్న శ్రీనివాస్‌కు ఎంపీ రవిచంద్ర ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ సయ్యద్ ఇస్మాయిల్ కొత్తగూడెం వెళ్లి జయమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కళ్ళోజి శ్రీనివాస్ తల్లి కళ్ళోజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రపురానికి కుటుంబసభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గేద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

**వనమా రాఘవ ఘన నివాళి..**

పాత్రికేయమిత్రులు కల్లోజీ.శ్రీనన్న మాతృమూర్తి కల్లోజి.జయమ్మ పార్థివదేహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్కే అన్వర్ పాషా, పురుషోత్తం, ఎల్లావుల పాపారావు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు నివాళులర్పించినారు.





## పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాల వితరణ




**కొత్తగూడెం, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
స్వర్గీయ బత్తుల సరోజిని జ్ఞాపకార్ధం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీనగర్ అధ్యక్షులు బత్తుల కృష్ణయ్య పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేసి మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ చెత్తని సేకరిస్తూ మురుగునీటి కాలువలని శుభ్రపరుస్తూ ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఎంతో శ్రమిస్తున్నారని, వారి యొక్క శ్రమను గుర్తించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సమాజ బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్లూరి వెంకటేశ్వరరావు, లైన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు లగడపాటి రమేష్ చంద్, వట్టి కొండ సాంబశివరావు, శివ , వీరభద్రం డాక్టర్ రామారావు, రామచంద్ర కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు , నూకల ప్రవీణ్ పాల్గొన్నారు.



## దేవిప్రసన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నూకల రంగారావు

**కొత్తగూడెం, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
భద్రాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న జన్మదినం సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు భార్గవ్, సుమన్ నాయక్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.